# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




ప్రభుత్వ భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

## కౌంటింగ్ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కౌంటింగ్‌కు హాల్స్, స్ట్రాంగ్ రూమ్ కోసం భవనాల తనిఖీ

**వనపర్తి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, ఓట్ల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల కోసమై జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ భవనాలను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత మార్కెట్ సముదాయాన్ని, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సహా రాజపేట సమీపంలోని ఐటిఐ, వైటీసీ భవనాలను సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వాటిల్లో కౌంటింగ్ కు కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు, బారిక్యాడ్స్, పోలీసు భద్రత కోసం ఏర్పాటు చేయించాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మండల తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ భాను ప్రసాద్ ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

## గడువులోగా అనుమతులు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం
- టీజీఐపాస్,టీప్రైడ్‌పై సమీక్ష

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 7, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, మొత్తం 21 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య, ఎల్.డి. ఎం.చంద్ర శేఖర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ సాయిదివ్య పాల్గొన్నారు.





## సద్దుల సంబురం..

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో జూనియర్ కళాశాల గ్రౌండ్‌సరికొత్త శోభను సంతరించుకుంది.

- మహబూబ్‌నగర్ ఫొటోగ్రాఫర్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త



ఘటనా స్థలంలో వివరాలు ఆరా తీస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

## వాగు దాటుతూ వ్యక్తి గల్లంతు

### ఘటన స్థలాన్నీ పరిశీలించిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా కౌకుంట్ల ఇస్రంపల్లి గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో కౌకుంట్ల ఇస్రంపల్లి బ్రిడ్జి దాటేందుకు ప్రయత్నించగా వరద ఉధృతికి వాగులో ఇద్దరు కొట్టుకుపోయిన సంఘటన మంగళవారం కౌకుంట్ల మండలంలో చోటుచేసుకుంది. స్థానిక దేవరకద్ర పోలీస్ అధికారుల వివరాల ప్రకారం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన అలివేలు, అలివేలు భర్త గుంపు మేస్త్రీల వెంబడి అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన మంగలి రమేష్ పది సంవత్సరాల నుండి ఇస్రంపల్లి గ్రామంలోనే నివసిస్తున్నాడు. మంగళవారం కౌకుంట్ల మండలానికి అలివేలు భర్త -మిగతా4లో..

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

### నవాబుపేట పిహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

**నవాబుపేట, ప్రభాతవార్త 30 సెప్టెంబర్ :** ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని గదులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి



# డిసిసి పీఠం.. దక్కేదెవరికి ?

- ఈనెల 4న హైదరాబాద్‌కు ఏఐసీసీ అబ్జర్వర్లు
- అక్టోబర్ 15లోగా నివేదిక
- నెలాఖరుకు అధ్యక్షులను ప్రకటించే చాన్స్
- స్థానిక ఎన్నికల వేళ మరో నామినేటెడ్ పదవులపై ఆశావహుల్లో ఉత్కంఠ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎన్నికకు అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు వచ్చే నెల నాలుగున ఏఐసీసీ అబ్జర్వర్లు రాష్ట్రానికి రానున్నారు. ఆయా జిల్లాలను కేటాయించిన వారు జిల్లాలో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను సమీక్షించి వచ్చే నెల 15 లోపు నివేదికను సమర్పించనున్నారు. ఈ మేరకు బరిలో ఉన్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకు ఉన్నది. డిసిసి అధ్యక్ష పీఠంపై ప్రత్యేక కథనం.

**మహబూబ్ నగర్ జిల్లాలో..**

మహబూబ్నగర్ జిల్లాలో పార్టీకి మొదటి నుంచి సేవలందించిన వారు పార్టీని వీడకుండా ఉన్నవారు డిసిసి అధ్యక్ష పీఠం తమరికే వరిస్తుంది అంటూ ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందులో ప్రధానంగా బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, జహీర్ అక్తర్ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. ఇందులో బెక్కరి అనితరెడ్డి ప్రస్తుతం మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ అధికార ప్రతినిధిగా జహీర్ అక్తర్ కొనసాగుతున్నారు. వీరితోపాటు సీనియర్ నాయకుడు ఎన్‌పీ వెంకటేశ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంత కూడా అధ్యక్ష పదవి రేసుల్లో ఉన్నట్లు తెలిసింది. అయితే పార్టీకి ఎవరు సేవలు అందించారు..ఎవరు పార్టీని వీడకుండా ఉన్నారు..అధిష్ఠానం విధి విధానాలకు అనుగుణంగా నడుచుకుంటారు అనే వివిధ కోణాల్లో అబ్జర్వర్లు పరిశీలించి నివేదిక సమర్పిస్తారు. తదనంతరం అన్నీ కోణాల్లో పరిశీలించి అధ్యక్ష పీఠానికి ఎవరు అర్హులనే విషయాన్ని తేలుస్తారు.

**గతంలో మన్నె జీవన్‌రెడ్డి అంటూ ప్రచారం..**

డీసీసీ అధ్యక్ష పదవి విషయంలో మొదట టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, మన్నే జీవన్ రెడ్డికి అధ్యక్షుడి పదవి కేటాయిస్తారని చర్చలు బలంగా వినిపించాయి. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి సైతం సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. నిత్యం ప్రజలతో సంబంధం ఉండాల్సిన పదవి కావడం, కార్యకర్తలకు మూడు నియోజకవర్గాల నాయకులకు మార్గదర్శకంగా ఉంటూ పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ నిత్యం ప్రజల్లో ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఈనేపథ్యంలో జీవన్‌రెడ్డి కొంత నిరాసక్తత చూపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**మళ్లీ ఆయనకే..**

ఇదిలా ఉండగా ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్)కే పార్టీ జిల్లా అధ్యక్ష పీఠం పగ్గాలు కేటాయిస్తుందని మరోవైపు ప్రచారం కొనసాగుతున్నది. జీఎంఆర్‌కే తిరిగి పార్టీ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం సాగుతున్నది. జిఎంఆర్ డీసీసీ అధ్యక్షుడిగా మూడు అసెంబ్లీ స్థానాలను గెలిపించి, పార్టీ మరింత బలోపేతం కావడానికి కృషి చేశాడనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈనెల 4న ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు హైదరాబాద్‌కు చేరుకొని జిల్లాలను పర్యటించి 15లోపు రిపోర్టు అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష ఎంపికలపై జోరుగా ప్రచారం సాగుతున్నది.

# మీ పోరాటాల వల్లే పంచాయతీలుగా తండాలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- రూ.3 కోట్లతో గిరిజన భవన్ నిర్మాణానికి జివో విడుదల
- అనేక పోరాటాల ఫలితమే రిజర్వేషన్లు..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** ఏ తాండా లో చూసిన ఒక విజయగాథ ఉంటుందని, తండాలు పంచాయితీలుగా మారడానికి మీరు, మీరు చేసిన పోరాటాలే కారణం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ అమలైన రోజే రూ.3 కోట్లతో గిరిజన భవన్ నిర్మాణానికి జివో విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన భవన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన మంత్రి అట్లూరి లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో యేండ్ల పోరాటాల ఫలితంగా 1976 లో ఇందిరా గాంధీ ప్రధానమంత్రి గా ఉన్న సమయంలో గిరిజనులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేశారని దాని ఫలితంగా ఎంతో మంది గిరిజనులు ఉన్నత పదవులు నిర్వహించారని చెప్పారు. మూడు అంతస్తుల్లో నిర్మాణం చేస్తు న్న గిరిజన భవన్‌లో ఒక అంతస్తులో విద్యా ర్థులు చదువుకోవడానికి మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గ్రంథాలయం ఉంటే నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మీ పోరాటాలతోటే తాండాలు గ్రామపంచాయతీ అయ్యాయని తాండాలలో మీరే పాలన చేస్తున్నారంటే అది మీరు చేసిన పోరాట ఫలితమే అని ఆయన గుర్తు చేశారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో శతశాతం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు శేఖర్ నాయక్, రఘునాయక్, లింగంనాయక్, కె.శేఖర్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, తులసిరామ్ నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటా

- రైతుల నష్టాన్ని ప్రభుత్వమే భరిస్తుంది..
- మంత్రి వాకిటి శ్రీహరి భరోసా
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

**కృష్ణ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండలంలోని తీర ప్రాంతాల్లో వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించి స్పెషల్ జీవో క్రింద నిధులు మంజూరు చేయాలని జిల్లా అధికారులకు మంత్రి ఆదేశించారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో ప్రవహిస్తున్న కృష్ణా భీమా నదులకు భారీ వరద నీరు వచ్చి పంటపొలాలు నీటిలో మునిగి రైతులకు కలిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో రాష్ట్ర క్రీడా, మత్స్య శాఖా మంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం పరిశీలించారు. వరద ఉధృతికి గురైన హిందూపూర్, తంగడిగి, కుసుమూర్తి, ఐనాపూర్, సుకుర్ లింగంపల్లి గ్రామాలకు స్వయంగా వెళ్లి పరిశీలించారు, నీట మునిగిన పంట పొలాలను వరద బాధితులను, పంటలు దెబ్బతిన్న రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతంలో వేలాది ఎకరాల్లో పత్తి, వరి పంటలతోపాటు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, రోడ్డులు భారీగా దెబ్బతిన్నాయని స్వయంగా మంత్రి గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు జరిగిన ప్రతి నష్టానికి ప్రభుత్వమే పరిహారాన్ని అందించి వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలను అప్రమత్తం చేసి భరోసా కల్పించాలని సూచించారు. వరద ఉధృతి వల్ల జరిగిన నష్టాన్ని ఆయా శాఖల అధికారులు పరిశీలించి అంచనా వేసి నివేదికను సిద్ధం చేయించి వెంటనే రైతుల సమస్యలను తీర్చాలని, ఆయా గ్రామాల్లో దెబ్బ తిన్న పంటలకు స్పెషల్ జీవో కింద నష్టపరి హారాన్ని అందించి, పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్ ను ఫోన్ల ద్వారా మాట్లాడి ఆదేశించారు. రైతులు మరింత నష్టపో కుండా ఈ ప్రాంతంలో వెనువెంటనే పంటలకు నీళ్లందే విధంగా విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. హిందూపూర్ ఎస్సీ కాలోని పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముంపు గ్రామ బాధితులు మంగళవారం మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 2009, 2019లో హిందూపూర్ ఎస్సీ కాలనీ పూర్తిగా ముంపునకు గురైందని ప్రస్తుతం కూడా గ్రామానికి నీళ్లు తాకాయని వరద ఉధృతి పెరిగితే ఇంటిలోనికి నీళ్లు చేరే ప్రమాదంతో భయం గుప్పెట్లో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి మర్చిపోయారని గుర్తుచేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజప్ప గౌడ, యూత్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, నాయకులు వాకిటి నారాయణ, కృష్ణమూర్తి, పల్లె సురేష్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ గౌడ, సంతోష్ గౌడ్, రాకేష్, లంకె దేవేంద్రప్ప, తమ్మప్ప, సుంగపోళ్ళ వెంకటేష్, సద్దాం హుస్సేన్ ఉన్నారు.



వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న మంత్రి వాకిటి శ్రీహరి



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు ఐదో శక్తిపీఠం జోగులాంబ ఆలయంలో అమ్మవారు భక్తులకు సిద్ధి ధాత్రి దేవీగా దర్శమిచ్చారు.
( అలంపూర్ , సెప్టెంబరు 30, ప్రభాతవార్త )

## మోడల్ కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై వీసీ



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైన దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమానవళి పకడ్బందీగా అమలు కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వి.సి కన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ఎం.పీ.డీ.ఓలు,,తహశీల్దార్ లు,ఎఫ్.ఎస్.టి.బృందాలు,సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల వ్యయం ,ఇతర అంశాలపై వివరించారు. విద్యుత్ స్తంభాలు,డివైడర్ల పై పబ్లిక్ ప్రదేశాలలో కూడా రాజకీయ పార్టీల పోస్టలర్లు తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో, ఎం.పి.టి.సి.,జడ్.పి.టి.సి.ఎన్నికలు రెండు విడతల్లో ఎన్నికల నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు సభలు,సమావేశాలు,ఊరేగింపునకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల పరిష్కార సెల్ ఏర్పాటు చేసి పౌర సరఫరాల సంస్థ డి.ఎం.ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ. భవనాలు పాఠశాలల్లో సౌకర్యాలు పరిశీలించాలని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్ పి.సి. ఈ. ఓ వెంకటరెడ్డి, డి.పి.ఓ పార్థసారథి పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలపై సమీక్ష
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు తప్పనిసరిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ పార్టీలు కరపత్రాలతో నిర్వహించే ఎన్నికల ప్రచార కరపత్రాల పై తప్పనిసరిగా ప్రింటర్ ల సమాచారం ఎవరు ప్రింట్ చేయించారో వారి వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలకు సూచించాలన్నారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. డీపీవో శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టే రీతిలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి, మధ్యలో గౌరమ్మను పూజించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా కార్యాలయం ముందు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, రెవెన్యూ కార్యాలయం ,ఈజీఎస్, వ్యవసాయ శాఖ



ఉప్పునుంతల ఎంపిడిఓ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు

వారు సంయుక్తంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన్ లాల్, ఈజీఎస్ ఏపిఓ పర్వతాలు, టెక్నికల్ అసిస్టెంట్ జి. కుర్మా రెడ్డి, సింగోటం, సాలార్,మహిళా ఉద్యోగులు శోభ, స్వప్న, స్వరూప, సౌమ్య, ఏఈఓ మంజుల, రమణమ్మ, శేఖర్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అల్లాజీ, గణేష్, చందర్ లాల్, శంకర్, భాస్కర్, రెవెన్యూ, ఎంపిడిఓ, ఈజీఎస్, వ్యవసాయ శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భజన పోటీల విజేత కొందుర్గు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండలంలోని కురుమూర్తి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా భజన పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భజన పోటీలకు జిల్లాలోని 27 గ్రామాల నుంచి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలో కొందుర్గు గ్రామ భజన మండలి మొదటి బహుమతి సాధించారు. ఈ మొదటి బహుమతి కింద రూ.10,016 నగదు బహుమతి



బహుమతులు అందుకుంటున్న విజేతలు

అందుకున్నారు. రెండవ విజేత గంగాపురం భజన మండలి ఈ బృందానికి రూ.6016, మూడవ బహుమతి సాధించిన దుప్పల్లి గ్రామ భజమండలికి రూ.4016, నాల్గవ బహుమతి సాధించిన చిన్న కదుమూరు భజన మండలికి రూ.2,016 నగదు బహుమతులతో పాటు సీల్డ్‌లను అందజేశారు. శ్రీ వీరాంజనేయ భజన మండలి సభ్యులు అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి జిల్లా భజన పోటీలను నిర్వహించడం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన శ్రీ వీరాంజనేయ భజన మండలి సభ్యులను భక్తులు అభినందించారు.

## ఖిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలకు ఎంపిక

**ఖిల్లా గణపురం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు కూతురు దివ్య రామ్ రెడ్డి గూడెంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతూ గత రెండు సంవత్సరముల నుండి రాష్ట్ర జాతీయ స్థాయి షూట్ బాల్ క్రీడలలో పాల్గొని ప్రశంసా పత్రాలు మోడల్స్ అందుకుంటున్నది ఈనెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూట్ బాల్ పోటీలలో పాల్గొని మూడో స్థానం పొందింది



జాతీయస్థాయిలో ఎంపికైన

దివ్యకూ ప్రశంసా పత్రంతో అభినందిస్తున్న కలెక్టర్

వచ్చే నవంబర్లో జాతీయస్థాయిలో ఉత్తరప్రదేశ్లో జరిగే క్రీడలలో పాల్గొనడానికి ఎంపికైనందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి దివ్య ను అందుకు కృషిచేసిన విశ్రాంత పీఈటి గోపాల్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో పై చదువుల తోపాటు ఉద్యోగాలలో అవకాశం ఉంటుందని చెప్పారు. భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, రామచంద్రమ్మ, జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి కుమార్ ,ఇతర క్రీడా సంఘాల బాధ్యులు, మన్యం కుర్మయ్య ,మధు తో పాటు దివ్య తండ్రి అంజనేయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

**వీపనగండ్ల సెప్టెంబర్ 30, ప్రభాతవార్త;** ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రజలకు వచ్చే అవకాశం ఉందని దానిపై వైద్య సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య డి .డి .ఓ .డాక్టర్ వంశీకృష్ణ మండలంలోని ఏ.ఎన్.ఎం లకు వైద్య అధికారులకు ఆయన మంగళవారం నాడు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు. ఆరోగ్య సిబ్బంది నెలవారి టార్గెట్ల పైన ఆయన తగు సూచనలు చేశారు. అదేవిధం



వైద్య ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

గా వర్షాలు కురుస్తున్న కారణంగా ముందస్తు జాగ్రత్తలు ఆరోగ్య సిబ్బంది తీసుకోవాలని ఆయన తెలిపారు. చికెన్ పున్యా, మలేరియా, డెంగ్యూ, మెదడువాపు తదితర రోగాలు త్రాగే నీరులో కలుషిత మైనటువంటి నీటి వల్ల వ్యాపించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అందువల్ల నీటిని కాచి చల్లార్చి తాగాలని ప్రజలకు ఆయన సూచించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ సమయంలో గ్రామంలో ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. విధుల పట్ల శ్రద్ధ వహించాలని మాతా శిశు సంరక్షణ గురించి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలని గర్భవతుల నమోదు చేసుకోవాలని మొదటి దశలోనే వాటిని గుర్తించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలమ్మ, హెచ్ ఎస్ రాఘవేందర్, డీఈవో ఏఎన్ఎం పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

### ఆచారం పాటించిన ఖత్రి సమాజం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా ఖత్రీ కులస్థులు దుర్గాష్టమిని అత్యంత పవిత్ర పండుగగా భావిస్తు ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ సారి కూడా దేవి నవరాత్రులను తొమ్మిది రోజులు పవిత్రంగా ఉపవాసాలతో అమ్మవారిని కొలిచారు. సాంప్రదాయ ఆచారంగా వస్తున్ని ప్రకారం దుర్గాష్టమి రోజు మంగళవారం అర్థరాత్రి అమ్మవారికి గొర్రెలను బలిచ్చి నైవేద్యం సమర్పణ



మొక్కులు తీర్చుకుంటున్న ఖత్రి కులస్తులు

చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈసారి ఒక్కనారాయ ణపేట పట్టణంలోనే ఖత్రీ కులస్థులు ప్రతిఇంటికి ఒకగొర్రె చొప్పున దాదాపు 3వందలకు పైగా అమ్మవా రికి గొర్రెలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వాటిని కర్ణాటకలోని అమీన్ ఘడ్ నుంచి కొనుగోలు చేసుకువచ్చారు.

## మండల కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

### ఆటపాటలతో చిందులేసిన అధికారులు

**నవాబుపేట,సెప్టెంబరు30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మను పలు రకాల పూలతో అలంకరించి మహిళా ఉద్యోగులు ఆడపడుచులు అంగరంగ వైభవంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలందరూ బతుకమ్మలను ఒక్క దగ్గరగా చేర్చి చప్పట్లు కొడుతూ ఆటపాటలతో పాటలు పాడుతూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున



బతుకమ్మ సంబరాలలో మహిళలు

సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుక మ్మగా గౌరమ్మను ఆరాధిస్తారు. ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేసారు. కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ సువర్ణ, గాయత్రి, రామాంజనేయులు, శిరీష తదితర ఉద్యోగులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

## శ్రీ దుర్గా దేవి అలంకరణలో వాసవీ మాత

**మల్దకల్ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాలు 8వ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్, రవి, చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. మంగళవారం పూజా దాతలు నరహరి సూరిబాబు అండ్ సన్స్, బిల్లు కంటి అమర్నాథ్ అండ్ సన్స్ గనేకల్ రామకృష్ణ అండ్ సన్స్ గట్టు డాక్టర్ గుప్తా, డాక్టర్ నరహరి రామాంజనేయులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యమండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో..**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రుల్లో బాగంగా 9 రోజైన మంగళవారం శ్రీ దుర్గా దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల కోట బురుజు, శివాలయం, బిసి కాలనీ, మర్రిపల్లి మార్గంలో ప్రతిష్టించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కొరటికల్, వెల్టూర్, పెనిమెళ్ళ, తాడూరు, మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాలలో ఘనంగా దుర్గామాత పూజలు నిర్వహించారు. కోట బురుజువద్ద దాత కట్ట చంద్రారెడ్డి తనయుడు కట్టకొండల్ రెడ్డి ఆర్థిక సహకారంతో మంగళవారం రాత్రి నవదుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొరటికల్ గ్రామంలో సాయంత్రం హనుమాన్ దేవాలయం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. తాడురులో బొడ్రాయి ఎదురుగా ప్రతిష్టించిన అమ్మవారి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రేపు కుంకుమార్చన కార్యక్రమం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు బుధవారం సాయంత్రం కోట బురుజు వద్ద, శివాలయంలో అమ్మవారికి వడి బియ్యం, కుంకుమార్చన, చీరల వేలం పాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**అడ్డాకులలో..**

**అన్నదానం ఏర్పాటు చేసిన జితేందర్ దంపతులు**

**అడ్డాకుల,సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శిరిడి, శివాంజనేయ స్వామి దేవాలయంలో



దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

అమ్మవారి విగ్రహానికి దుర్గామాత మాలధారణ వేసిన భక్తుల ఆధ్వర్యంలో పూజారి రాజేశ్వర స్వామి ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ జితేందర్ జువెల్లరీ షాపు యజమాని జితేందర్ దంపతులు భక్తులకు,అన్నదానంకార్యక్రమం ఏర్పాటుచేశారు.అమ్మవారిని కొత్తచీరలు, పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు.మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరము మహిమలు బతుకమ్మ ఆటలు ఆడి బొడ్డెమ్మలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా మాత మాలధారణ భక్తులు, ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**వెల్దండలో..**

**వెల్దండ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బుధ వార్ పేట ఆంజనేయ స్వామి పాండురంగ నాయక దేవాలయంలో గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.అదేవిధంగా బుధవారం పేటఆంజనేయస్వామి దేవా లయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు దుర్గాదేవి అలం కరణలు అమ్మవారు దర్శన భాగ్యం కల్పించారు పూరి ఎర్ర వజ్ర లింగం నాగలక్ష్మి ౖ బి కుమాండ్ల రాజు. సరిత దంపతులు పూజలు నిర్వహించారు మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన చేశారు.తదుపరి నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో పూజలు చేసిన దంపతులను శా లువాలు కప్పు సన్మానించి దుర్గా దేవి అనుగ్రహం కలగాలని అమ్మ వారి ఫోటోలను బహుకరించారు. ఉత్సవాలలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఉప్పు అంజనేయులు, మిరియాల రాజయ్య, పూ రి వజ్రాలింగం, సత్యనారాయణ, జూలూరి ఈశ్వరయ్య, బాదం జగ దీశ్వర్, ఆలంపల్లి కృష్ణ, బాదం పాండయ్య, పసుపులరాఘవేందర్, పాలాది సంతు, పూరి అనిల్‌తోపాటు పలువురు ఆర్యవైశ్యులు



దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



అమ్మవారిని దర్శించుకున్న సెలబ్రిటీలు

మహిళలు భక్తులు పాల్గొన్నారు.

**నారాయణపేటలో..**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సంత్ మఠ మూల మహా సంస్థానం, శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో 9వ రోజు శక్తి పీఠం అమ్మవారు మంగళవారం దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ తెలుగు సీరియల్ నటీ రాగిణితో బాటు నారాయణపేట పట్టణానికి చెందిన కీర్తి, పవన్ ధరక్ దంపతులు పేట శక్తి పీఠంను దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ, సీరియల్ నటీ రాగిణి మాట్లాడుతూ పేట శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకోవడం పూజ, హోమములలో పాల్గొనడం చాల సంతోషదాయకం. అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం జ్ఞాన యజ్ఞంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త గంగాపురం పవన్ కుమార్ శర్మ భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీరియల్ నటీ రాగిణి ముఖ్య అథితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ఉట్కూర్ విభావసు పురోహిత్, దోమ సుధాకర్, నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డితో బాటు తదితర భక్తులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలపై సమావేశం

**ఇటిక్యాల సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిన్ననే తేదీల వారిగా ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. బీసీలకు కులగనున్న ప్రకారం 42 రిజర్వేషన్లు.2011 జనాభా ప్రకారం ఎస్సీలకు 18. ఎస్టీలకు 9 శాతం గతంలో ఉండే రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాణి కుమిదిని షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండ్నల లోని 1 జడ్పిటిసి 8 ఎంపీటీసీలు. 15 గ్రామాలకు సర్పంచులు. వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తుండగా ఆ గ్రామాలలో ఎంపీటీసీ సర్పంచుల రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేసే అభ్యర్థులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్నాహ క సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

సందర్భంగా ఆయా గ్రామాల రిజర్వేషన్లు దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ. జడ్పిటిసి. స్థానాలకు , సర్పంచ్ స్థానాలలో పార్టీ పరంగా పోటీ చేసే అభ్యర్థులను గుర్తించి వారి అభిప్రాయాలను సేకరించి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లేందుకు గాను అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తున్నదని ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పాలన ప్రభుత్వ పథకాలను వివరించి అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగుల రవి, నర్సి రెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందా రెడ్డి, పోతురాజు సోమనాద్రి, మాణిక్య రెడ్డి, కొందపేట నరసింహులు, హుస్సేన్, అల్లాబాకష్, యువరాజు, మండల సీనియర్ నాయకులు ,వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అడ్డాకుల,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.. వృద్దులు, మహిళలకు పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దశాబ్ద పాలనలో దేవరకద్ర నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి ఏకైక ఆశ యంగా బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుపొందిన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముం దుకు తీసుకెళ్లి రాష్ట్రంలోనే దేవరకద్ర



మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నియోజకవర్గాన్ని ఒక గొప్ప స్థానంలో నిలిపిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దక్కుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక చెక్ డ్యామ్ లు నిర్మించి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేశారని పేర్కొన్నారు పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం శ్రమించే నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి మండల సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, పొన్నకల్ మహిముద్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు బి.తిరుపతిరెడ్డి, శాఖాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ ఖాజా గోరి, మాజీ ఎంపీటీసీలు రంగన్న గౌడ్, మండల సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, రాజు నాయక్, కోటాల రాజేందర్, నరేందర్ రెడ్డి, యాదయ్య, బొడ్డు రమేష్, శ్రీశైలం, పొన్నకల్ కృష్ణయ్య, సూర్య మోహన్ రెడ్డి, కొండన్న, కదిరె శ్రీనివాస్ యాదవ్,బి. కృష్ణయ్య, ఎలుసరి బాలరాజు, రఫీ, నక్క రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కిన్నెర దానియేలు,మహేష్ యాదవ్, జహంగీర్ గోరి,యం.డేవిడ్, కృష్ణయ్య యాదవ్, వెంకటేష్, మునగల చంద్రకాంత్,దేవన్న, శేఖర్, హర్యానాయక్, శ్రీను, తిరుపతి, రాము బీఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న మాంసం విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

**పేట మున్సిపల్**

**కమిషనర్ గోల్కొండ నరసయ్య**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా నారాయణపేట మున్సిపల్ పరిధిలో మాంసం విక్రయాలు బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్లు, మేకలు, గొర్రెలు,ఎద్దుల వధశాల వ్యాపారులకు మంగళవారం నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆరోజు మాంసం విక్రయాలు జరుగుతే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో వ్యాపార వినియోగదారుల్లో అయోమయం నెలకొంది. అధికారుల సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.

## పేదల స్థలాలు పేదలకు దక్కేవరకు పోరాడుతాం

**దేవరకద్ర, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలానికి చెందిన గ్రామస్తుల 206 ప్లాట్లు గతంలో భూదానం చేసిన వారికి నగదు ముట్టినది. ప్రభుత్వం డబ్బులు చెల్లించిన భూమిని తిరిగి తీసుకెళ్లడం కౌకుంట్ల మండల రైతులకు పెద్ద ఎత్తున నష్టపోయింది. పేదల స్థలాలను పేదలకు దక్కేవరకు మేమంతా కలిసికట్టుగా పోరాడుతాం అని కౌకుంట్ల మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

మంగళవారం కౌకుంట్ల మండల కేంద్రంలో వార్తా దినపత్రికతో మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం పరిహారం చెల్లించి కొందరి నుంచి భూమిని సేకరించింది. అనంతరం ఆ భూమిని ప్లాట్లుగా మార్చి పేదలకు పట్టాలు సైతం పంపిణీ చేసింది. ఇటీవల ఆ ప్లాట్లను ప్రభుత్వం నుంచి పరిహారం పొంది భూమిని విక్రయించిన యజమానుల వారసులు కబ్జా చేశారు. కోర్టును సైతం తప్పుదారి పట్టించి లబ్ధిదారులను ప్లాట్ల వద్దకు రానివ్వకుండా చేస్తుండడంతో తమకు న్యాయం చేయాలని కౌకుంట్ల మండలానికి చెందిన దాదాపు 206 మంది నిరుపేదలు కోరుతున్నారన్నారు. లబ్ధిదారులు తెలిపిన వివరాల ప్రకారం... 1984 లో ప్లాట్ల పంపిణీ.1984లో అప్పటి ప్రభుత్వం పేదలకు ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించుకుని కౌకుంట్లలోని సర్వేనెంబర్ లోని 435,436 లో ఏడుగురిపై ఉన్న 24 35 ఎకరాలకు గాను, 15 84 ఎకరాలను భూమిని సేకరించింది. అనంతరం ఆత్మకూరు తహసిల్దార్‌తో భూమి అక్విజేషన్ చేసి అప్పటి విలువ ప్రకారం ప్రభుత్వం 63 వేలకు భూయజమానులకు పరిహారం చెల్లించింది. అనంతరం అదే భూమిలో 12 34 ఎకరాలలో కౌకుంట్లలోని 206 మంది పేదలకు ప్లాట్లు చేసి పట్టాలు సైతం అందజేసింది. పొజిషన్ చూపకపోవడంతో వారికి ఇల్లు మంజూరు కాలేదు. ఈ విషయంపై లబ్ధిదారులు అప్పుడే అధికారులను కోరిన వారు స్పందించలేదు. ఈ విషయంపై అధికారులు పారదర్శకంగా విచారణ చేసి, నిరుపేదలకు న్యాయం చేయాలని కౌకుంట్ల మండల నాయకులు కేబీఆర్ గౌడ్, షేక్ అబ్దుల్ జాంగిర్, కురువ రవి, నీలి శ్రీనివాసులు, కోరారు.



మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## మహిళలకు కంటి వైద్య పరీక్షలు

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం స్వస్తినారి స్వసక్త పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన మహిళలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు డా. మిరాజ్ కంటి వైద్య పరీక్షలు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి 126 మంది మహిళలు రాగా వారిలో 27 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిమిత్తం జిల్లా అందత్వ నివారణ కేంద్రానికి పంపించడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్ సి వైద్యులు డా. శిరీష, ఆప్తమాలిక్, మురళితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేస్తున్న దృశ్యం

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్రాహ్మణవాడి చౌడేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు నోట్ పుస్తకాలతో పాటు మార్వాడి మహిళలచే కన్యాపూజా చిన్నారులకు ఆట వస్తువులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ మాట్లాడుతూ పిల్లలు దైవసమానులని చిన్నతనం నుండే దైవభక్తి తో పాటు దేశ భక్తిని పెంపొందించు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ట్రాన్స్ జెండర్లు అర్చకుడుపై దాడి చేయడం హేయమైన చర్య

### అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు చక్రవర్తి

**అయిజ సెప్టెంబర్ 30,ప్రభాతవార్త;** పట్టణంలో సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ అర్చకుడు అమరేష్ పై ట్రాన్స్ జెండర్లు దాడి చేయడం హేయమైన చర్య అని ధూపదీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి, ఆచార్యులు తీవ్రంగా ఖండించారు. ఇందులో భాగంగా మంగళవారం అర్చక సమాఖ్య సభ్యులతో కలిసి, పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అర్చక సంఘం తరపున, వారి వీరశైవ సంఘం తరపున ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని అర్చకుడు అమరేష్ పై దాడి చేసిన ట్రాన్స్ జెండర్లు పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ట్రాన్స్ జెండర్లు అమాయక ప్రజలపై డబ్బులు డిమాండ్ చేస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని దీనిపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అర్చక సంఘం నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




ఫిర్యాదు చేసిన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు

## దిగుడుమెట్ల మార్గాన్ని చేపట్టాలంటూ వినతి

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు దిగుడు మెట్ల మార్గం ద్వారా కొండ దిగువన రాజగోపురం ముందు భక్తులు రావడంతో ఒక్కసారిగా గుంపులుగా భక్తులు ఒక చోటికి చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దిగుడుమెట్ల మార్గాన్ని దేవస్థానం కార్యాలయం ప్రక్కన నుంచి నిర్మాణం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్ దేవస్థాన ఈవో మధనేశ్వర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకున్న అనంతరం దిగుడుమెట్ల మార్గాన్ని మార్చడం వల్ల భక్తుల ఇబ్బందులు తొలగుతాయని ఆయన తెలిపారు .ఈ ప్రతిపాదనకు ఆలయ ఈవో దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు సానుకూలంగా స్పందించారని అని తెలిపారు. బ్రహ్మోత్సవాల వరకు తాత్కాలికంగా దిగుడుమెట్ల మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకృష్ణ, జట్టెం కృష్ణయ్య ,మల్లేష్, సతీష్ కుమార్, మాసన్న తదితరులు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

## పెబ్బేరులో కనకదుర్గమ్మ దర్శనం

**నవరాత్రుల సందర్భంగా జనసంద్రమైన ఆలయాలు**

**పెబ్బేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో, శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, వినాయక నగర్ వివేక యూత్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా చిన్న చౌడేశ్వరి ఆలయంలో ప్రతిష్టించిన లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల పురస్కరించుకొని తొమ్మిదవ రోజు బెజవాడ కనకదుర్గమ్మ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం చుట్టూ నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించి... బెజవాడలో దుర్గమ్మ తల్లి మాదిరిగా పెబ్బేరులో లలిత దేవి అమ్మవారిని కనకదుర్గమ్మగా అలంకరించి ఎంతో చూడముచ్చటగా అలంకరించారు. చూడడానికి రెండు కళ్ళు సరిపోనంత రీతిలో కనకదుర్గమ్మనే ఇక్కడికి వచ్చి కూర్చున్నట్లుగా అలంకరించారు. కార్యక్రమం అనంతరం 9వ రోజూ "చండీ హోమం" ఘనంగా నిర్వహించారు. ఈ "చండీ హోమం" కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.



దుర్గమ్మ అవతారంలో లలితా త్రిపుర సుందరి దేవీ

## దేశ సేవకు అంకితం అవుదాం

**వెల్దండ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పాండు రంగ నాయక దేవాలయంలో మంగళవారం వంద సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి యన్నం కృష్ణారెడ్డి,ఒక్క జపవెంకట్ రెడ్డి పాలమూరు విభాగ్ వ్యవస్థ పాల్గొన్నారు.ఈసందర్భంగా భరతమాత కేశవరావు బలిరాం హెగ్డేవర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ధ్వజారోహణం చేశారు.ఈసందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలు గురించి వివరించారు.కార్యక్రమంలో విజేందర్ రెడ్డి,చింతం కృష్ణయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, జంగయ్యయాదవ్,తాంబల్ శోభన్‌బాబు,శ్రీధర్,వేణుగోపాలచారి,రమేష్, పాండుచారి, రామకృష్ణ, జంగయ్య, వెంకట్ రాములు, కోటి దేవేందర్, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



వంద సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన గిరిజన విద్యార్థులు

**లింగాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** మండలంలోని సూరపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థినీలు ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ సీట్లు సంపాదించారు. సూరపూర్ గ్రామానికి రామావత్ రాములు, స్వాతి దంపతుల కుమార్తె స్వప్న, కూతురు చిన్న వయస్సులోనే తల్లి మృతి చెందింది. దీంతో పిల్లల బాగోగులు చూసుకుంటూ, శుభకార్యాలకు వెళ్ళి వంట పనులు చేసి అన్ని తనై తండ్రి పోషించాడు. తన కూతురును హైదరాబాద్ మంచి కాలేజీలో చదివించాడు. స్వప్న కూడా పట్టుదల ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో చదివి ఎంబిబిఎస్ సిట్ సంపాదించింది. అదే విధంగా ఆంగోతు శ్రీను,రాజాబాయి దంపతుల కుమార్తె కిర్తీ శ్రీ కష్టపడి పట్టుదల చదివి సాధించాలనే సంకల్పంతో కిర్తీశ్రీ నిట్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించి ఎంబిబిఎస్ సిట్ సంపాదించింది. దీంతో గ్రామంలోని బంజార సేవలాల్ సంఘం అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీను, గౌరవాధ్యక్షులు ఆంగోత్ సుకన్య, గబురు, తీరియా, తవుల బిక్య, శంకర్, శక్రు,మోత్య, లక్ష్మణ్, మత్రు, వెంకటేష్, శంకర్, ఉమ్ల, సీతారాం,భాష, లోకియా, పాండు హరిలాల్, రవి శేఖర్, సురేష్, శివ, చంద్రశేఖర్, రవిశేఖర్, చందు, చంద్రశేఖర్, రవిరాం, శివ, శ్రీను, శ్రీకాంత్, సేవియా, వారిని ప్రత్యేకంగా అభినందించారు.



ఆంగోతు కిర్తీశ్రీ , రామావత్ స్వప్న

## వీధికుక్కల నుండి చిన్నారులను కాపాడండి

**మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీ, శాసన్ పల్లి రోడ్డు, గాంధీ నగర్, సింగర్ వీధులలో కుక్కల బెడద ఎక్కువ అయ్యిందని వాటి నుండి చిన్నారులను కాపాడాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులను కోరారు. వీధిలో 6 నుండి 8 వరకు కుక్కలు గుంపుగా తిరుగుతున్నాయి అన్నారు. వాటిలో పిచ్చి కుక్కల సైతం తిరుగుతున్నాయి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నారులు ఒంటరిగా వెళుతున్నారని వారిపై దాడి చేసే అవకాశాలు ఉన్నా యని వెంటనే కుక్కలను పట్టుకోవాలని అన్నారు. వాటి అరుపులతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఆ వీధి ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. అంతేకాక రేబిస్ వ్యాధి రోజురోజుకు కుక్కల నుండి పెరుగుతుందని దీని ద్వారా చిన్నారులకు సోకే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కుక్కలను పట్టుకుని వాటికి చికిత్సలు నిర్వహించాలని కోరారు.



గుంపులు గుంపులుగా రోడ్లపై విహరిస్తున్న కుక్కలు

## జై శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాతకు జేజేలు

**వెల్దండ,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.మంగళవారం శ్రీ దుర్గాదేవి అలం కరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు.ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హోమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు.ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు, దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి.నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబ తరుణ్‌లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



దుర్గాదేవిగా అమ్మవారు



చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

# ఎన్నికల నియామావళి పకడ్బందీగా అమలు చేయాలి

**గద్వాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నిర్వహణ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియామవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు) యం. సి.సి. పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావలిని కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పక్కాగా అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా నోడల్ అధికారులతో పాటు మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎస్.హెచ్.ఓ.లు అలాగే గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు విధులు సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. ఎక్స్పెండిచర్ అధికారులు, సర్వే లైన్స్ టీమ్స్, తదితర బృందాలను కూడా నియమించి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అవగాహన ఉండాలని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయించాలని, పోస్టర్స్, బ్యానర్స్ గుర్తించి తొలగించాలన్నారు. సభలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు ఇవ్వడం, ప్రచార సమయం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం వంటి అన్ని విషయాలపై సమగ్రంగా దృష్టి సారించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వివరాలను అందజేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా దృష్టి సారించాలన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకునే విధంగా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసిసి నిబంధనలు పాటించేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తుండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు, డీఎస్పీ మొగులయ్య, డిపిఓ నాగేంద్రం, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



సమావేశానికి హాజరైన అధికారులు

## ప్రజల జీవితాల్లో శాంతి సౌభాగ్యాలు విలసిల్లాలి

**జిల్లా పోలీసు కార్యాలయంలో**

**ఆయుధ పూజా : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్,సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావులగిరిధర్ వారి సతీమణి అపర్ణ పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుధాలకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు,వాహనాలకు,ఎలాంటి ఆటంకం, అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల మంత్రోచ్చారణాల మధ్య పూజలు చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షి స్తూ పోలీసు ఆయుధాలకు, వాహనాలకు పూజలు నిర్వహించామన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ, వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, సురేందర్, మగ్దూం బారి, జిల్లాలోని ఎస్సైలు, సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆయుధపూజ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ దంపతులు



ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పోలీసులు

## సంక్షోభానికి కారణమవుతున్న బీజేపీ విధానాలను వ్యతిరేకిద్దాం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పత్తి పై ఎత్తివేసిన పదకొండు శాతం సుంకం పునరుద్దరణ చేయాలని, వ్యవసాయ సంక్షోభానికి కారణం అవుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ. సాగర్ అన్నారు. మంగళవారం కిషన్ మోర్చా ఎస్‌కేయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆగస్టు పదిహేనున నరేంద్ర మోడీ ఎర్రకోటపై జండా ఎగురవేస్తూ నేనెప్పుడూ మన దేశ రైతుల వైపే ఉంటానని మాట ఇచ్చాడు.కాని మరుసటి రోజే పత్తిపై ఉన్న పదకొండు శాతం సుంకాన్ని ఎత్తివేశాడు. ఇది రైతులకు చాలా నష్టాదాయకం. అమెరికా ఉపాధ్యక్షులు జేడీ వాన్స్ భారత్ లో పర్యటించి పోయిన పది రోజుల తరువాత వంటనూనెలపై పది శాతం ఉన్న సుంకాన్ని ఎత్తివేశారు. మన మోడీ. ఇలా అమెరికాకు తలొంచి అన్నీ వస్తువులపై సుంకం ఎత్తి వేయడం ద్వారా మన దగ్గర ఉండే పెద్ద పెద్ద మిల్లుదారులు అమెరికా పత్తినీ, వంటనూనెలను దిగుమతి చేసుకోవడం మూలంగా మన దేశ పత్తి రైతులు, ఆయిల్ రైతులు చాలా నష్టపోతారు. దిగుమతి సుంకాలు అనేవి ఇప్పటి వరకు మన దేశా రైతంగానికి రక్షణ కవచం లు ఉన్నాయి వాటిని ఇప్పుడు ఎత్తివాశాడు. విశ్వగురుగా చెప్పుకుంటున్న మన మోడీ అమెరికాకు బయపడి విశ్వ పిరికివాడుగా మారిపోయాడు. ఇది మన దేశ రైతన్నలు అర్థం చేసుకోవాలి అన్నారు. ఎప్పుడూ స్వదేశీ అని జపం చేసే మోడీ పరివారం విదేశీ దిగుమతులు పెంచి మన స్వదేశరైతులను ఆత్మహత్యల వైపు నేడుతున్నది అన్నారు. గతంలో మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఎలా తిప్పికొట్ట గలిగినమో ఇప్పుడు సుంకం ఎత్తివేతకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మోడీని, ఆయన విధానాలను వెతిరేకస్తూ ఎస్‌కెయం ఆధ్వర్యంలో ప్రచారం చేయాలనీ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏఐయూకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.రాము, వి. ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, బి.యాదగిరి, గోపాల్, కాశీనాథ్, పి ఆంజనేయులు, సలీమ్, ప్రశాంత్, కిరణ్, రాము, మహేష్, చెన్నారెడ్డి, నర్సింహులు, నారాయణ, ఆనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ. సాగర్

## భూత్పూర్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసిన స్వీట్లు పంచిపెట్టుకున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**భూత్పూర్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలు మంగళవారం భూత్పూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టారు.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆలన్న జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మనెమోని సత్యనారాయణ,గడ్డం ప్రేమ్‌కుమార్,గడ్డం రాములు,మేకల సత్యనారాయణ,మొల్గర నర్సింహులుగౌడ్, మొహ్మద్ సాధిక్,ఆకుల వెంకటయ్య,రాము రాథోడ్,ఆల శ్రీకాంత్‌రెడ్డి,నరేష్‌గౌడ్,రాజుగౌడ్,బాలకోటి,రామకృష్ణ,జాకీర్,షాకీర్,బోల వెంకట్రాములు,రమేష్‌చందర్,సత్తూర్ అశోక్ గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,మండి ఆటో వెంకటయ్య.ఎండి ఫసియొద్దిన్,గడ్డం డీలర్ నర్సింహులు,ఎండి ఆహ్మద్,ఎండి ఖదీర్,ఎండి యాసిన్ పాల్గొన్నారు.



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

## పల్లె ప్రకృతిలో భాగమే బతుకమ్మ

**వీపనగండ్ల సెప్టెంబర్ 30, ప్రభాతవార్త;** పల్లె ప్రకృతిలో భాగమే బతుకమ్మ గ్రామీణ ప్రాంతంలో దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించుకుంటారు. అని యుటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, సిపిఎం వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి జబ్బార్, సిపిఎం పార్టీ వీపనగండ్ల మండల కార్యదర్శి బాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని బొల్లారం గ్రామంలో బతుకమ్మ దసరా సాంస్కృతిక ఉత్సవాలు తెలంగాణ పోరాట యోధుడు అయిన బండి యాదగిరి పేరు మీద మంగళవారం నాడు ఉత్సవాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మండల స్థాయి ఉత్సవాలు జరగక అందులో మండలంలోని వివిధ భజన కోలాటం బొడ్డెమ్మలు పాటల కార్యక్రమాలు జానపద గేయాలు, కూచిపూడి నృత్యాలు, బ్రహ్మంగారి పద్యాలు తదితర కళారూపాలను కళాకారులు పెద్ద ఎత్తున ఈ బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో దసరా ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ పండుగ పెద్ద ఎత్తున ఆడపడుచులు నిర్వహించడం గత అనేక సంవత్సరాల నుండి ఆనవాయితీగా ఉన్నదని ఈ ఉత్సవాలు పేద ధనిక అనే భేదాభిప్రాయాలు లేకుండా బతుకమ్మను వివిధ పూలతో అలంకరించి ఆడపడుచులు అన్నింటినీ ఒక దగ్గర పేర్చి బొడ్డెమ్మలతో స్వాగతం పలుకుతూ పాటలు పాడుతూ వారి జీవన విధానాలను తెలుపుతూ నిర్వహిస్తారని వారు తెలిపారు. అయితే ఈ ఉత్సవాలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో ఆడపడుచులు ఎక్కువగా నిర్వహించుకోవడంలేదని దసరా ఉత్సవాల సందర్భంగా వీటిని నిర్వహించే విధంగా బండి యాదగిరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్వహణ ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నాగిరెడ్డి, మహబూబ్ పాషా, రవి, ఆశన్న మండ్ల కృష్ణయ్య,వంక కృష్ణయ్య, బాల గౌడ్, నాగరాజు, ఉత్సవ కమిటీ మెంబర్లతో పాటు స్త్రీలు ,మండల స్థాయి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



కోలాటం ఆడుతున్న ఆడపడుచులు



సభకు హాజరైన కళాకారులు



పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న దృశ్యం

## ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించిన పంచాయతీ కార్యదర్శి సన్మానం


**వెల్దండ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఇటీవల వెల్లుబడిన గ్రూప్ 2 ఫలితాలలో భైరపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న వికాస్ ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించిన వికాసము ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, అరుణ్ నాయక్ శాలువాలతో సన్మానించి స్వీట్స్ తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాడు రామ్‌నాయక్, నర్సింగ్ నాయక్, రఘునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



తిలకంతో స్వాగతిస్తున్న మహిళలు

## మేరా దేష్ పహలేలో పాల్గొన్న నామాజీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లో మంగళవారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ మేరా దేశ్ పహలే కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర పదాదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామాజీ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ముందు దేశం, తరువాత పార్టీ ఆ తరువాతే కుటుంబం అన్నారు. ఏ స్వార్థం లేకుండా పని చేయాలని అదే స్ఫూర్తితో ప్రధాని నరేంద్రమోడీ పని చేస్తున్నారని ఆతన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



సంత వివాదాన్ని నెరవేరుస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

## పెబ్బేరు సంత స్థలం కాపాడే బాధ్యత ఎప్పటికీ నాదే : ఎమ్మెల్యే

**పెబ్బేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో గత కొన్ని రోజుల నుంచి వివాదంలో నడుస్తున్న సంత స్థలాన్ని మాట ఇచ్చాను తప్పక నెరవేరుస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పెబ్బేరు సంత పరిష్కారం చేయవలసిందిగా సంత పరిరక్షణ సమితి నాయకులు మంగళవారం ఎమ్మెల్యేని కలవడం జరిగింది. దీనికి ఆయన స్పందిస్తూ పెబ్బేరులోని 30ఎకరాల స్థలాన్ని కచ్చితంగా సంతకే కేటాయించబడుతుంది. కొన్ని రకాల లీగల్ సమస్యలు ఉన్నందువలన అన్నింటిని అడ్డు తొలగించుకుని త్వరలోనే పెబ్బేరు మండల ప్రజలకు సంత విషయంలో శాశ్వత పరిష్కారం అందిస్తాను. ఎవరు దిగులు చెందవలసిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

